ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 21.09.2024 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఎంప్లాయ్‌మెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్ ద్వారా 47.96 లక్షల మంది చందాదారులకు ప్రయోజనం చేకూరుతోందని కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్ సుఖ్ మాండవీయ అన్నారు.
2. పార్టీలకు అతీతంగా సీపీఐఎం సీనియర్ నాయకుడు సీతారాం ఏచూరికి హైదరాబాద్ లో పలువురు ప్రముఖులు ఘనంగా నివాళి అర్పించారు.
3. హైదరాబాద్ డిజాస్టర్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్-హైడ్రాకు చట్టబద్ధత కల్పించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది.
4. రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు, రేపు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలియజేసింది. పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ చేసింది.

Mansauk Mandaviya:

ఇటీవల బడ్జెట్‌లో తీసుకొచ్చిన ఎంప్లాయ్‌మెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్ (ELI) ద్వారా 47.96 లక్షల మంది చందాదారులకు ప్రయోజనం చేకూరుతుంని కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్ సుఖ్ మాండవీయ అన్నారు. ELI స్కీమ్‌ను విజయవంతం చేయడంతో పాటు ఎలాంటి మోసాలు జరగకుకుండా చూసుకోవాలన్నారు.హైదరాబాద్‌లో పర్యటిస్తున్న కేంద్ర మంత్రి ఈ రోజు హైదరాబాద్ బర్కత్ పుర లోని EPFO కార్యాలయంలో.. తెలంగాణ జోన్ లోని ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశంలో ఏడున్నర కోట్ల మంది ఈ పీ ఎఫ్ లబ్దిదారులు ఉన్నారని.. 77 లక్షల మంది పెన్షన్ లబ్ధిదారులు ఉన్నారని తెలిపారు. EPF ద్వారా పెన్షన్ తో పాటు పిల్లల చదువు, పిల్లల పెళ్లి, అనారోగ్య సమయాల్లో డబ్బు తీసుకొనేలా లాభాలు ఉన్నాయన్నారు. వీటి వల్ల వాళ్ళ భవిష్యత్ కి భరోసా లభిస్తుంది అని కేంద్ర మంత్రి తెలిపారు.

.......బైట్....

కాగా, సేవా పక్వాడా లో భాగంగా మై భారత్ వాలంటీర్లు, NSS వాలంటీర్లు నిర్వహించిన 'సేవా సే సీఖే' కార్యక్రమాన్ని కేంద్ర కార్మిక యువజన వ్యవహారాలు క్రీడలశాఖ మంత్రి మన్సుక్ మాండవీయ హైదరాబాద్ లోని ESIC ఆసుపత్రిలో లాంఛనంగా ప్రారంభించారు. ఆస్పత్రి సిబ్బందికి మద్దతుగా, సేవలందించటం

ద్వారా యువతలో సేవాభావం పెరుగుతుందని, జాతీయ కార్యక్రమాలపట్ల, స్వచ్ఛత పట్ల నిబద్ధత పెరుగుతుందనీ చెప్పారు.

(SoundByte-మన్సుక్- సేవా సే సీఖే)

ESIC ఆసుపత్రి సందర్శనలో భాగంగా, అక్కడ వివిధ విభాగాలకింద వైద్య సేవలు పొందిన రోగులతో ముచ్చటించి వైద్య సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఏఎక్ పేడ్ - మా కే నామ్ కార్యక్రమం కింద మన్సూక్ మాండవీయ ఆసుపత్రి ఆవరణలో మొక్క నాటారు. ----- MSL

సీతారాం ఏచూరి:

CPIM ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభలో పార్టీల కతీతంగా పలు పార్టీల నాయకులు హాజరయి నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలో మాట్లాడుతూ, దేశ రాజకీయాలలో చారిత్రక సమయంలో సీతారాం ఏచూరి లేని లోటు బాధాకరమని అన్నారు. దేశంలో చాలా విషయాలలోనూ సమూలంగా , మార్పులు తెచ్చే క్రమంలో సీతారాం ఏచూరి ప్రజల్ల పక్షాన పోరాడారని పేర్కొన్నారు. జమిలి ఎన్నికల ప్రతిపాదనలను తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని చెబుతూ, రాష్ట్రాల హక్కులను కాపాడాల్సిన తరుణంలో సీతారాం ఏచూరి లేకపోవటం పేదలకు తీరని నష్టమని పేర్కొన్నారు. అంతకు ముందు సిపిఐ శాసన సభ్యులు సాంబశివరావు మాట్లాడుతూ, వామపక్ష ప్రేరిత పార్టీలు ఒక్క జెండా కిందకు రావాల్సిన అవసరం ఉందని అన్నారు. హైదరాబాద్ లో జరిగిన సంస్మరణ కార్యక్రమానికి BRS, కాంగ్రెసు, వామపక్షాల నాయకులు, ప్రముఖులు పలువురు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు..

KONDA LAXMAN

తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో కొండా లక్ష్మణ్ బాపూజీది కీలకపాత్ర అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రత్యేక రాష్ట్ర కోసం 1969లో మంత్రి పదవిని సైతం త్యాగం చేశారని కొనియాడారు. ఈ రోజు కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఆయనకు నివాళులర్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల వివిధ పార్టీల నాయకులు ఆయనకు నివాళులు అర్పించారు.  కొండా లక్ష్మణ్ బాపూజీ  తెలంగాణ సామాజిక చైతన్యానికి నిలువెత్తు నిదర్శనం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు ఆయనకు నివాళులర్పించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ బడుగు బలహీన వర్గాల చైతన్యానికి, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని వరంగల్ మేయర్  గుండు సుధారాణి అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఆమె నివాళులర్పించారు.

DESK, PTC WARANGAL

Thudum debba

ఆసిఫాబాద్ జిల్లాలోని జైనుర్ మండలంలో ఆదివాసి మహిళ అత్యాచారం ఘటనకు నిరసనగా ఈ రోజు  ఆదివాసి సంఘం తుడుందెబ్బ రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చింది. ఆసిఫాబాద్ జిల్లాలో దుకాణాలు, వాణిజ్య సంస్థలు, విద్యాసంస్థలు మూతపడ్డాయి. ఆసిఫాబాద్ లోని ఏజెన్సీ ప్రాంతాల్లో రవాణా

సౌకర్యం నిలిచిపోయింది. బంద్ ని దృష్టిలో ఉంచుకుని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఆదేశాలతో పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేశారు.

PTC, ASIFABAD

CABINATE-HYDRA

హైదరాబాద్ డిజాస్టర్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్-హైడ్రాకు చట్టబద్ధతతో సర్వాధికారాలు కల్పించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధ్యక్షతన నిన్న సాయంత్రం జరిగిన మంత్రిమండలి సమావేశం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఓఆర్ఆర్ లోపల ఉన్న చెరువులు, కుంటలు, నాలాలతో పాటు వాటి ఎఫ్టీఎల్, బఫర్‌జోన్ల పరిరక్షణ అధికారాలన్నీ హైడ్రాకే అప్పగించింది. హైడ్రాకు అవసరమైన దాదాపు 169 మంది అధికారులు, 946 మంది అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను వివిధ విభాగాల నుంచి డిప్యూటేషన్ మీద నియమించుకునేందుకు అనుమతిచ్చింది. ఇతర శాఖల మాదిరిగా దీనికి అధికారాల్లో పూర్తి స్వేచ్ఛను కల్పించింది. మరోవైపు మహిళా విశ్వవిద్యాలయానికి వీరనారి చాకలి ఐలమ్మ పేరును, తెలుగు విశ్వవిద్యాలయానికి  సురవరం ప్రతాపరెడ్డి పేరును, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును మంత్రిమండలి నిర్ణయించింది. ఖరీఫ్ సీజన్ నుంచే సన్నవడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలని, రీజనల్ రింగ్ రోడ్డు దక్షిణ భాగం అలైన్మెంట్ ఖరారు చేసేందుకు ఆర్ అండ్ బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అధ్వర్యంలో 12 మందితో కమిటీ ఏర్పాటు, ఖమ్మం జిల్లా ఎర్రపాలెం మండలంలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు 58 ఎకరాల భూమి కేటాయింపు, రాష్ట్రంలో కొత్తగా అనుమతి

పొందిన 8 మెడికల్ కాలేజీలకు అవసరమైన బోధన, బోధనేతర సిబ్బందికి సంబంధించిన దాదాపు 3 వేల పోస్టుల మంజూరు వంటి పలు కీలక నిర్ణయాలను కూడా మంత్రివర్గం ఆమోదించింది.

PN

**WEATHER UPDATE:**

రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు, రేపు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది. ములుగు, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ వర్షం కురుస్తుందని తెలిపింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజమాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హనమకొండ, జనగాం, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీచేసింది. వాగులు, వంకలు ఉన్న ప్రాంతాల్లోనివారు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. నిన్న సాయంత్రం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షం కురుస్తోంది. హైదరాబాద్‌లో నిన్న రాత్రి కురిసిన భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయ్యాయి.

PN

స్వచ్ఛత హీ సేవ

స్వచ్ఛ భారత్, స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాల ద్వారా భారత ప్రభుత్వం బహిరంగ స్వచ్ఛతతో పాటు శారీరక ఆరోగ్యంపై దృష్టి పెట్టేలా ప్రోత్సహిస్తోందని భారత ఆహారసంస్థ నల్లగొండ ఏజిఎం డాక్టర్ రాఘువేంద్ర సింగ్ అన్నారు. ఈ నెల 17

నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు దేశ వ్యాప్తంగా తలపెట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా ఎఫ్ సి ఐ కార్యాలయంలో డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి వారు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ… మనతో పాటు మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం వల్ల వ్యాధుల నుంచి రక్షించుకోవచ్చన్నారు. PTC, NLG

స్వచ్ఛతా హి సేవలో భాగంగా ఈరోజు కొత్తగూడెంలోని రామచంద్ర డిగ్రీ కళాశాలలో జరిగిన శ్రమదానం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రత ఇంటి నుంచే మొదలవ్వాలన్నారు. చెత్తను డ్రైనేజీలలో పడేయకూడదని, ఇలా చేయడం వల్ల వ్యర్థాల నిర్వహణపై పెట్టే ఖర్చును ఇతర అభివృద్ధి పనుల కోసం వినియోగించుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.

PTC, Bhadradri Kothagudem

IITH

ప్రఖ్యాత స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం విడుదల చేసిన ప్రపంచంలోని 2 శాతం అత్యుత్తమ శాస్త్రవేత్తల జాబితాలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాద్ నుంచి 23 మంది అధ్యాపకులు చోటు సంపాదించారు. ప్రభావవంతమైన బోధనతో పాటు వివిధ పరిశోధనలు చేసి అత్యుత్తమ జర్నల్స్ ప్రచురించి అధ్యాపకులు ఈ ఘనత సాధించారు. తమ పరిశోధనలు, అధ్యాపకుల ప్రతిభకు ఇది గుర్తింపునిస్తుందని ఐఐటీహెచ్ డైరెక్టర్ బీఎస్ మూర్తి అధ్యాపకులను అభినందించారు.

SANGAREDDY PTC

NERELLA

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల బాధితులకు న్యాయం చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్టు, నేరెళ్ల బాధితులు కోల హరీష్, బానయ్య తెలియజేశారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో కలిసి నేరెళ్ల బాధితులు నిన్న రాత్రి సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిశారు. 2017 నాటి ఘటనల్లో ఇసుక లారీల వల్ల మనుషుల ప్రాణాలు పోతున్నాయని అడిగినందుకు తమపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారని ముఖ్యమంత్రికి చెప్పామని, బాధ్యులైన పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశామన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించారని బాధితులు పేర్కొన్నారు.

PTC, SIRICILLA

DHARANI-SANGAREDDY

ధరణి సమస్యలు వెంటనే పరిష్కరించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లో రెవెన్యూ అధికారులతో ధరణి, ఎల్ఆర్ఎస్, ప్రభుత్వ భూముల పరిరక్షణ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో హెచ్ఎండిఏ పరిధిలో గుర్తించిన చెరువుల మ్యాపులను సిద్ధం చేసి, కంచెలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

SANGAREDDY PTC

PEDDAPALLY-KHARIF

ఈ ఖరీఫ్ సీజన్ సంబంధించి వరి ధాన్యాన్ని పక్కా ప్రణాళికతో కొనుగోలు చేసేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. కొనుగోలు కేంద్రంలోనే ధాన్యం నాణ్యతను పరిశీలించాలని, రైస్ మిల్లుల వద్ద ఎలాంటి కోతలు ఉండవద్దని చెప్పారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తగినన్ని తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, టార్పాలిన్, గన్నీ బ్యాగులు ఉండేలా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు.

PTC Peddapally

TOURISM CLUBS

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో వరంగల్ జిల్లాలో యువ టూరిజం క్లబ్స్ ఏర్పాటు చేయనున్నట్టు జిల్లా కలెక్టర్ డా. సత్యశారద ఒక ప్రకటనలో తెలిపారు. ఏడో తరగతి నుండి డిగ్రీ చదువుతున్న విద్యార్థులతో ఈ క్లబ్బులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రైవేట్, ప్రభుత్వ విద్యా సంస్థల్లో తప్పనిసరిగా ఈ క్లబ్ లను ఏర్పాటు చేయాలని ఆదేశాంచారు. ఈ క్లబ్బుల ద్వారా మన వారసత్వ సంపద - సాంస్కృతిక వారసత్వంపై అవగాహన కల్పించడంతో పాటు వాటిని పరిరక్షించే ప్రణాళిక రూపొందిస్తామని చెప్పారు. ఈ యూత్ క్లబ్ ల కోసం ఒక్కో గ్రూప్ కి 25 మంది విద్యార్థులతో పాటు ఇద్దరు టీచర్లను టీమ్ లుగా ఎంపిక చేయాలని సూచించారు. tourism.gov.in/ club. registration ద్వారా స్కూల్స్, కాలేజీలు యూత్ క్లబ్స్ ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చని పేర్కొన్నారు.

Warangal PTC